
Washington State Department of HEALTH

SEPTEMBER 2024



# COVID-19 నుండి రక్షణ పొందడానికి వ్యాక్సిన్ వేయించుకోవడం

**అప్‌డేట్ చేయబడిన 2024-2025 COVID-19 వ్యాక్సిన్లు సురక్షితమైనవి, ప్రభావవంతమైనవి, అలాగే 6 నెలలు ఆపైబడిన ప్రతిఒక్కరి కోసం సిఫార్సు చేయబడ్డాయి.**

5 ఏళ్లు ఆపైబడినవారిలో చాలామంది అప్ టూ డేట్‌గా ఉండడం కోసం, అప్‌డేట్ చేయబడిన 2024-2025 డోసు ఒకటి తీసుకుంటే సరిపోతుంది.

- 6 నెలలు- 4 ఏళ్ల మధ్య వయసు పిల్లలు COVID-19 వ్యాక్సినేషన్ విషయంలో అప్ టూ డేట్‌గా ఉండాలంటే, అప్‌డేట్ చేయబడిన 2024-2025 mRNA COVID-19 వ్యాక్సిన్‌ను 1 కంటే ఎక్కువ డోసులు తీసుకోవాల్సి రావచ్చు.
- ఒక మోస్తరు నుండి తీవ్ర స్థాయిలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే 6 నెలలు ఆపైబడినవాళ్లు వారి వయస్సుకి సరిపోయే 2024-2025 COVID-19 వ్యాక్సిన్ ప్రాథమిక శ్రేణి పూర్తి చేయాలి మరియు చివరి డోసు తీసుకున్న కనీసం 2 నెలల తర్వాత, అప్‌డేట్ చేయబడిన 2024-2025 COVID-19 వ్యాక్సిన్ అదనపు డోసులు కూడా తీసుకోవచ్చు.

## పసుతం ఏ COVID 19 వ్యాక్సను

**Pfizer BioNTech/Comirnaty**

**Moderna/Spikevax**

**Novavax**

**Comirnaty మరియు Spikevax అనేవి mRNA వ్యాక్సిన బ్రాండ్ పేరు. పసుతం ఇవి 12 ఏళు ఆపైబడినవాళ కోసం ఆమోదించబడాయి. Pfizer మరియు Moderna mRNA వ్యాక్సిన్‌లనేవి 6 నెలలు ఆపైబడినవాళకోసం ఆమోదించబడాయి.*

## COVID-19 వ్యాక్సిన్ తీసుకున్న సమయంలో వేరే వ్యాక్సిన్లు కూడా తీసుకోవడం సురక్షితమేనా?

సురక్షితమే. వేరే వ్యాక్సిన్లు తీసుకునే సమయంలో COVID-19 వ్యాక్సిన్‌ను కూడా తీసుకోవచ్చు. సిఫార్సు చేయబడిన ఇతర వ్యాక్సిన్లను COVID-19 వ్యాక్సిన్‌ను వేర్వేరు సమయాల్లో వేసుకోవాల్సిన అవసరం లేదు. COVID-19 వ్యాక్సిన్ అపాయింట్మెంట్ ఉన్నప్పుడే సిఫార్సు చేయబడిన ఇతర వ్యాక్సిన్లు వేయించుకోవడానికి మంచి అవకాశం దొరుకుతుంది.

## అప్ టూ డేట్‌గా ఉండడం కోసం నా చిన్నారి ఎన్ని డోసులు తీసుకోవాలి? ?

ఇప్పటివరకు వ్యాక్సిన్ వేయించుకోని 6 నెలలు – 4 ఏళ్ల పిల్లలు కొత్త 2024-2025 Moderna COVID-19 వ్యాక్సిన్ 2 డోసులు లేదా కొత్త 2024-2025 Pfizer COVID-19 వ్యాక్సిన్ 3 డోసులు తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు.

గతంలో వ్యాక్సిన్ వేయించుకున్న 6 నెలలు – 4 ఏళ్ల పిల్లలు కొత్త 2024-2025 Moderna లేదా Pfizer COVID-19 వ్యాక్సిన్ 1 లేదా 2 డోసులు తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు (ఎప్పుడు తీసుకోవాలి మరియు ఎన్ని డోసులు తీసుకోవాలనేది గతంలో తీసుకున్న COVID-19 వ్యాక్సిన్[ల] మీద ఆధారపడి ఉంటుంది).

5 ఏళ్లు ఆపైబడిన పిల్లలు కొత్త 2024-2025 Moderna లేదా Pfizer COVID-19 వ్యాక్సిన్ కనీసం 1 డోసు తీసుకుంటే, COVID-19 వ్యాక్సిన్ విషయంలో వారు అప్ టూ డేట్‌గా ఉంటారు.

వ్యాక్సిన్ వేయించుకోని 12 ఏళ్లు ఆపైబడినవాళ్లు 3 వారాల విరామంతో 2 డోసుల 2024-2025 Novavax COVID-19 వ్యాక్సిన్‌ని అనుబంధంగా వేయించుకోవడానికి అర్హులు.

గతంలో COVID-19 వ్యాక్సిన్ వేయించుకున్న 12 ఏళ్లు ఆపైబడినవాళ్లు (మరియు ఇప్పటివరకు 2024-2025 mRNA COVID-19 వ్యాక్సిన్ వేయించుకోనివాళ్లు) 2024-2025 Novavax COVID-19 వ్యాక్సిన్ 1 డోసుని అనుబంధంగా వేయించుకోవడానికి అర్హులు.

ఒక మోస్తరు నుండి తీవ్ర స్థాయిలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే 6 నెలలు ఆపైబడిన పిల్లలు 3-డోసుల సిరీస్‌ను పూర్తి చేయాలి మరియు వారి చివరి డోసు తీసుకున్న కనీసం 2 నెలల తర్వాత, కొత్త 2024-2025 COVID-19 వ్యాక్సిన్ ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ డోసు(లు) అదనంగా తీసుకోవచ్చు.

DOH 820-246 Telugu

ఈ పత్రాన్ని మరొక ఫార్మాట్‌లో అభ్యర్థించడానికి, 1-800-525-0127 కు కాల్ చేయండి. బధిరులైన లేదా వినికిడి లోపం ఉన్న వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా

## COVID-19 వ్యాక్సిన్ల కోసం డబ్బు చెల్లించాలా?

ఇతర వ్యాక్సిన్లు లాగే, COVID-19 వ్యాక్సిన్లు కూడా చాలావరకు ఇన్సూరెన్స్ ప్లాన్‌ల ద్వారా కవర్ చేయబడతాయి. Childhood Vaccine Program (చైల్డ్‌హుడ్ వ్యాక్సిన్ ప్రోగ్రామ్) (ఇంగ్లీషు మాత్రమే) ద్వారా, వాషింగ్టన్ రాష్ట్రంలోని పిల్లలందరికీ వారి 19వ పుట్టినరోజు పూర్తయ్యే వరకు COVID-19 వ్యాక్సిన్లు ఉచితంగా అందుబాటులో ఉంటాయి. వయోజనులకు హెల్త్ ఇన్సూరెన్స్ లేకపోతే లేదా వారి ప్లాన్‌లో వ్యాక్సిన్‌కు కవరేజీ లేకపోతే, వ్యాక్సిన్లు వేయించుకోవడానికి అయ్యే ఖర్చులను భరించడానికి సహాయపడే కార్యక్రమాలు కూడా అందుబాటులో ఉన్నాయి. మీరు 19 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సులో ఉన్న ఇన్సూరెన్స్ లేని లేదా తగినంత ఇన్సూరెన్స్ లేని వయోజనులైతే, Washington State Adult Vaccine Program (AVP, వాషింగ్టన్ స్టేట్ అడల్ట్ వ్యాక్సిన్ ప్రోగ్రామ్) (ఇంగ్లీషు మాత్రమే)లో పాల్గొనే ప్రొవైడర్ ద్వారా తక్కువ ధరకు 2024-2025 COVID-19 వ్యాక్సిన్ సంపాదించడానికి మీరు అర్హులు. మీకు వ్యాక్సిన్ ఇవ్వడానికి మీ AVP ప్రొవైడర్ మీ నుండి అడ్మినిస్ట్రేటివ్ రుసుము వసూలు చేయవచ్చు. ఒకవేళ మీకు ఆ డబ్బు చెల్లించే స్తోమత లేకపోతే, ఆ మొత్తాన్ని మాఫీ చేయమని కోరవచ్చు. మీరు ఆ మొత్తాన్ని చెల్లించలేకపోతే AVP ప్రొవైడర్ COVID-19 వ్యాక్సిన్ ఇవ్వరని చెప్పి మిమ్మల్ని వెనక్కి పంపించడానికి వీలులేదు. AVP ప్రొవైడర్ మ్యాప్ (ఇంగ్లీషు మాత్రమే) ఉపయోగించి, భాగస్వామ్య ప్రొవైడర్లు ఎవరో తెలుసుకోవచ్చు. ఉత్పత్తి అందుబాటు, అందించే సమయం గురించిన మరింత సమాచారం కోసం మీరు మీ సమీపంలోని AVP ప్రొవైడర్‌కు

### సంప్రదించండి

Covid.Vaccine@doh.wa.gov
360-236-3642

COVID-19 వ్యాక్సినేషన్ కోసం వైద్య మార్గదర్శనం - https://www.cdc.gov/vaccines/covid-19/clinical-considerations/interim-considerations-us.html#covid-vaccines

Childhood Vaccine Program - https://doh.wa.gov/public-health-healthcare-providers/public-health-system-resources-and-services/immunization/childhood-vaccine-program

Adult Vaccine Program - https://doh.wa.gov/public-health-healthcare-providers/public-health-system-resources-and-services/immunization/adult-vaccine-program

Vaccines.gov - https://www.vaccines.gov/